క్లుప్తంగా

వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో శ్రీలత

తానూరు: గ్రామాల్లో వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలని అధికారులను డీపీవో శ్రీలత ఆదేశించారు. మండలంలోని దౌలతాబాద్ గ్రామంలో మంగళవారం ఆమె పర్యటించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న మురుగుకాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని సూచించారు. సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి ఎరువులను తయారీ చేయాలన్నారు. అక్కడ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఎంపీవో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

గోదావరి జలాల కోసం తరలిన ఆత్రం వంశస్తులు



వెళ్తున్న ఆత్రం వంశస్తులు

దస్తురాబాద్: ఆదివాసీల ఆరాధ్యదైవం జంగుబాయి దేవునికి పూజలు నిర్వహించేందుకు ఉట్నూర్, కడెం, మండల కేంద్రాలకు చెందిన ఆత్రం వంశస్తులు తరలివచ్చారు. మండలంలోని బుట్యార్ పంచాయతీ పరిధి రాంపూర్‌లోని గోదావరి ప్రాంతంలోకి మంగళవారం జలాల కోసం వచ్చారు. పూజలు అనంతరం ఉట్నూర్ మండలం కల్లూర్‌గూడలోని జంగుబాయి ఆలయానికి తీసుకెళ్లనున్నట్లు ఆదివాసీలు తెలిపారు. ఆదివాసీల గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రీడాకారులకు కరచాలనం చేస్తున్న ఎంపీపీ

కడెం: మండలంలోని పెద్దబెల్లాల్ గ్రామంలో మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని ఎంపీపీ అలెగ్జాండర్ ప్రారంభించారు. క్రీడాకారులకు కరచాలనం చేసి క్రికెట్ ఆడారు. ఎంపీవో వెంకటేశ్, సర్పంచ్ రమాదేవి, సురేందర్, నిర్వాహకులు పాకనాటి రాజేందర్, బాలు, ప్రశాంత్, మనోజ్ తదితరులు ఉన్నారు.

కడెం పీహెచ్‌సీ వైద్యుడిగా శివకుమార్



కడెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నూతన వైద్యుడిగా శివకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మొత్తం ఐదుగురు వైద్యులకు గాను ఇక్కడ ఇద్దరు మాత్రమే ఉండగా, మూడో వైద్యుడిగా శివకుమార్ బాధ్యతలు చేపట్టారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి



నిరసన తెలుపుతున్న వైద్యులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలో ఫిజియోథెరపి వైద్యుడు నరేస్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిర్మల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ దాడిని నిరసిస్తూ మంగళవారం డాక్టర్స్ లైన్‌లో గల జనప్రియ సిటీ స్కాన్‌సెంటర్ ఎదుట నిరసన తెలిపారు. నిర్మల్ శాఖ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఉదిగిరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.సంతోష్, ఉప్పు కృష్ణంరాజు, రజని, రమేశ్‌రెడ్డి, రమేశ్, వెంకట్‌రావ్, దేవిదాస్, దామోదర్‌రెడ్డి, రమణాగౌడ్, శ్రీనివాస్, సురేష్, అమీనా, సరోజ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

కుంటాల: ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ కనీష్‌ఫాతిమ పేర్కొన్నారు. మండలంలోని ఓల ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్‌ఎంలు సునీల్‌రెడ్డి, సాజిద్‌నిరోజ్, మాజీ కోఆప్షన్ మెంబర్ హైమ్మద్ పాషా, ఎస్‌ఎంసీ చైర్మన్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



తానూరు: పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఖానాపూర్: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



కుంటాల : కల్లూర్ కేజీబీవీలో..

సావిత్రీబాయి పూలేకు నివాళి

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, అంబేద్కర్, వివిధ సంఘాలు, పంచాయతీల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే రేఖానాయక్ నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె సేవలను వక్తలు కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్



ముధోల్: రవీంద్ర పాఠశాలలో..



భైంసారూరల్: తిమ్మాపూర్‌లో పూలమాలలు వేస్తున్న నాయకులు



నిర్మల్‌టౌన్: నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



కుభీర్ తహసీల్దార్ కార్యాలయంలో..



లోకేశ్వరం మండలంలోని కేజీబీవీలో..



దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ ఫ్లేర్ ఉన్నత పాఠశాలలో..



నిర్మల్‌రూరల్: అధ్యాపకురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఖానాపూర్: అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..



ఖానాపూర్: బాలికల ఉన్నతపాఠశాలలో..



భైంసాటౌన్: డిగ్రీ కళాశాలలో..

ఎంపీడీవో కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ, ఉద్యోగులు

సారంగాపూర్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి మంగళవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ కేక్ కట్ చేసి ఉద్యోగులకు తినిపించారు. ఎంపీడీవో సరోజ, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో లక్ష్మారెడ్డి, కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎరువుల షాపుపై చర్యలు తీసుకోవాలి

లోకేశ్వరం: అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఎరువుల షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ సరితకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నాయకుడు మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

గోదావరి ఘాట్లు శుభ్రం

సాక్షి స్పందన

బాసర(ముథోల్): బాసర గోదావరి ఘాట్ల అపరిశుభ్రతపై మంగళవారం సాక్షిలో అటెన్షన్ ప్లీజ్‌లో వచ్చిన 'అధ్వానంగా గోదావరి ఘాట్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆలయ అధికారులు స్పందించారు. సిబ్బందితో ఆ ఘాట్లను శుభ్రపర్చారు. ఘాట్లపై భక్తులు ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతో చర్యలు చేపట్టినట్లు ఈవో విజయ రామారావు తెలిపారు.

ఆలయాభివృద్ధికి విరాళం

ఖానాపూర్: పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి మానుల రాజేశ్వర్ గురుస్వామి సన్నిధానం స్వాములు రూ.9వేల విరాళాన్ని అందజేశారని ఆలయ కమిటీ అధ్యక్షుడు అడెెల రాజన్న తెలిపారు. పట్టణంలో మంగళవారం ఆలయకమిటీ సభ్యుల సమక్షంలో రూ.9 వేలు అందజేశారు.

అఖిల భారతీయ బౌద్ధదమ్మ పరిషత్ కరపత్రాల విడుదల

ముధోల్: మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈనెల 6న నిర్వహించే అఖిల భారతీయ బౌద్ధదమ్మ పరిషత్‌కు బౌద్ధ ఉపాసకులు, దళితులు తరలిరావాలని ఉపాసకులు అవినాష్, మహేష్, అజయ్, రుతిక్ కోరారు. మండలకేంద్రంలో మంగళవారం పరిషత్ కరపత్రాలను ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరిగే బౌద్ధ పరిషత్‌కు పలువురు పాల్గొనాలని కోరారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

ఖానాపూర్: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఆరోపించారు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీతోపాటు పలు కాలనీల్లో ప్రజాగోస..బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మంగళవారం ఇంటింటికీ పర్యటించారు. స్థానిక అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయనకు, నాయకులకు వార్డు కౌన్సిలర్ స్రవంతి బొట్టు పెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్, లాండేరి కిషన్, గడ్డం



ఇంటింటికీ బీజేపీ యాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

రవీందర్, మైలారపు గంగాధర్, బుచ్చన్న యాదవ్, మహేందర్, మనోజ్, శ్రావణ్, గోపాల్‌రెడ్డి, గంగాధర్, సుదాకర్, రవి, చిన్నగంగన్న, జీవన్, భూమన్న, రమేశ్, సురేందర్, సాయి ఉన్నారు.

నర్సరీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

తానూరు: 8వ విడత హరితహారం నర్సరీ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈజీఎస్ ఏపీవో గంగాధర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల ఎఫ్ఏ, టీఏలకు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి పంచాయతీలకు 11 వేల మొక్కలు ఉండేలా నర్సరీలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల్లో హరితహారంలో నాటిన మొక్కలు, పల్లె ప్రకృతివనంలోని మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించాలన్నారు. సమావేశంలో ఈసీ జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీవో గంగాధర్

'హిందూదేవతలను విమర్శిస్తే సహించేది లేదు'

ఖానాపూర్: హిందూదేవతలను విమర్శిస్తే ఎంతటివారైన సహించేది లేదని ఖానాపూర్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటప్పయ్య అన్నారు. స్థానిక సంఘభవనంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొద్దిరోజుల క్రితం బైరి నరేశ్.. అయ్యప్పను కించపర్చారని అన్నారు. రేంజర్ల రాజేష్ అనే వ్యక్తి సైతం బాసర సరస్వతీ అమ్మవారిని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ రవి, నర్సింహమూర్తి, శశిధర్‌శర్మ, రాజశేఖర్‌శర్మ, శరత్‌చంద్రశర్మ, సందీప్‌శర్మ, నిమ్మగడ్డ నాగరాజు, అభిషేక్, ప్రవీన్, రాఘవశర్మ, రేవంత్ ఉన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు వెంకటప్పయ్య

అటెన్షన్ ప్లీజ్

విద్యుత్ తీగలు సరిచేయాలి

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్‌లోని వ్యవసాయ భూమిలో 33పై 11 కేవీ విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. అటు గుండా వెళ్లే రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. - అధికారి: శివకుమార్, విద్యుత్ ఏఈ, లోకేశ్వరం, సెల్: 94408 11710



'ఆరుతడి'పైనే ఆశలు

- శనగ సాగు వైపు రైతుల మొగ్గు
- బిందు, తుంపర సేద్యం పరికరాలతో నీరు

ముధోల్: ఆరుగాలం శ్రమించి రైతులు గతేడాది వానాకాలం సీజన్‌లో పంటలు పండించారు. వర్షాలు కురిసినా సరైనా దిగుబడి రాలేదు. ఈసారి యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలైన శనగ సాగుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. అధిక దిగుబడులు సాధించేందుకు ఈ పంట వైపు మొగ్గుచూపారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో సుమారు 12,800 ఎకరాలు శనగ సాగు చేశారు. నీటివసతి ఉన్నవారు బిందు, తుంపర సేద్యం పరికరాలతో పంటకు నీటిని అందిస్తున్నారు.



బిందుసేద్యం ద్వారా శనగ సాగు

సబ్సిడీ లేకే..

గత మూడేళ్ల నుంచి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పరికరాలు అందించలేదు. అయినా రైతులు అధిక డబ్బులు చెల్లించి ప్రైవేటు యజమానుల వద్ద నుంచి బిందుసేద్య పరికరాలను తెచ్చుకొని పంటలకు నీ టిని అందిస్తున్నారు. గతంలో ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ, మరికొందరికి వందశాతం సబ్సిడీ కింద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వాటి పరికరాలను అందజేసేది. గత రెండేళ్ల నుంచి సబ్సిడీలు లేకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి వసతిలేని వారు తేమపై ఆధారపడి శనగ వేశారు.

సబ్సిడీపై అందించాలి



రాష్ట్రప్రభుత్వం రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ పరికరాలు అందించాలి. వాటిని ఇస్తే సోయా, పత్తి, మినుము సాగు చేస్తారు. సబ్సిడీ పరికరాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఎనుపోతుల సాయికుమార్, రైతు, ముధోల్

అధిక ధరలకు పరికరాలు



గత రెండేళ్ల నుంచి ప్రభుత్వం రైతులకు ఎలాంటి పరికరాలు సబ్సిడీపై ఇవ్వలేదు. ప్రైవేటు యజమానుల వద్ద అధిక ధరకు తెస్తున్నాం. ఉన్నతాధికారులు రైతులకు సబ్సిడీ పరికరాలు అందేలా చూడాలి.

- రవికుమార్, ముధోల్, రైతు

రాయితీపై పరికరాలు వస్తే ఇస్తాం

రైతులకు గత రెండేళ్ల నుంచి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి రాయితీ పరికరాలు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవి అందలేదు. రాగానే రైతులకు పరికరాలు అందేలా చూస్తాం.

- ఏవో అజ్మీరా భాస్కర్

బీటీ పనుల పరిశీలన



పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఈద్గామ్ నుంచి ఆదర్శనగర్, సిద్దాపూర్ మీదుగా కొట్ల (కె) వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను మంగళవారం కాలినడకన వెళ్లి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో శరవేగంగా బీటీ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈద్గాం నుంచి సిద్దాపూర్ శ్మశానవాటిక వరకు రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. చైర్మన్ వెంట కౌన్సిలర్లు నామెడ రమ్య-విజయ్, అన్వర్ పాషా, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు నామెడ గజేందర్, రఘువీర్, పడిగేలా సత్యనారాయణ, యూసుఫ్ ఖాన్, కుర్ర నరేశ్, భూమేష్, పిండి శ్రీనివాస్, మీరా వంశీ, శివ భూపతి, జాఫర్, రషీద్, కాలనీవాసులు ఉన్నారు.

వృద్ధులకు మందుల పంపిణీ

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన పలువురు వృద్ధులకు మందులను సర్పంచ్ ముత్యంరెడ్డి పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ప్రభుత్వం పంపిణీ చేసిన మందులను మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌రాజ్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

కుంటాల: పంచాయతీల్లో పరిపాలన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కుంటాల ఉప సర్పంచ్ వడ్నం ముత్యం స్థానికంగా లేకపోవడం, వెంకూర్ ఉప సర్పంచ్ గంగాబాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. డీపీవో ఆదేశాల మేరకు కుంటాలలో సబ్బిడి పద్మను, వెంకూర్‌లో సిందే భారతిభాయిని వారి స్థానాల్లో రెండవ సంతకం కోసం నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. కుంటాల, వెంకూర్‌లో ఖాళీ ఉప సర్పంచ్ పదవులకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు నిర్వహించే వరకు ఆ పదవులు ఖాళీగా ఉంటాయన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899